RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే - అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 238

గురువారం, ఆగస్టు 13, 2026 , పేజీలు - 4 వెల : 2/-

### అడ్డదారులతో అంతిమంగా నష్టమే తప్ప లాభం లేదు..

# నేటి యువతకు ప్రధాని మోదీ సూచన

**జీవితంలో అడ్డదారుల వెంట పడవద్దని, అవి అంతిమంగా తీవ్ర నష్టాలకే దారితీస్తాయని ఆయన హెచ్చరించారు.**

**ఢిల్లీ, ఆగస్టు 12 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేటి తరం యువత పలు కీలక సూచనలు చేశారు. జీవితంలో అడ్డదారుల వెంట పడవద్దని, అవి అంతిమంగా తీవ్ర నష్టాలకే దారితీస్తాయని ఆయన హెచ్చ రించారు. అదే సమయంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం ఢిల్లీ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవి ంద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ : మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసం గించారు.రైల్వే స్టేషన్లలో తరచూ కనిపించే ఒక హెచ్చరికను ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "షార్ట్‌కట్ విల్ కట్ యు షార్ట్ (అడ్డదారి మీ జీవితాన్ని కుదిస్తుంది)" అనే బోర్డు కేవలం రైల్వే ట్రాక్‌లకే కాకుండా నిజ జీవితానికి కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులో ఉన్నప్పటికీ త్వరగా వెళ్లాలనే తొందరలో కొందరు ప్రమా దకరంగా పట్టాలు దాటుతుంటారని, అటువంటి అనాలోచిత నిర్ణయాలు ప్రాణాం తకమని ఆయన హెచ్చరించారు. యువత తప్పుడు మార్గాలను వీడి అర్థవంతమైన జీవన గమనాన్ని ఎంచుకోవాలని ప్రధాని సూచించారు. "మీరు ఆరా ధించే మహనీయుల జీవిత చరిత్ర లను తప్పనిసరిగా చదవండి. వాటి ద్వారా స్ఫూర్తి పొంది సరైన మార్గాన్ని కనుగొనవచ్చు" అని ఆయన యువతకు సలహా ఇచ్చారు. ముఖ్యంగా ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల కంటెంట్ పట్ల నిరంతరం జాగ్రత్తగా ఉండాలని ఆయన చెప్పారు.



### ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ

## యువతను సిద్ధం చేస్తాం..

- లెఫ్టినెంట్ జనరల్‌తో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియా మకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల చేశారు.

### మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే

## మా ప్రభుత్వ లక్ష్యం

: మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 12 :** మహిళా సంఘాలకు మిల్లింగ్ బాధ్యతలు అప్పగించే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా ఈ నిర్ణయం ఉందని కొనియాడారు. మహిళా సంఘాల సాధికారతకు సీఎం నిర్ణయం మరో ముందడుగని ప్రశంసించారు. ఈరోజు (గురువారం) సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించినందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం నిల్వ కేంద్రాల ఏర్పాటుతో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. మిల్లింగ్, ధాన్యం నిల్వ రంగాల్లో మహిళా సంఘాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సీఎం నిర్ణయంతో గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మరింత పెరుగుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

### 'వందల కోట్ల విలువైన భూములు

## ఎలా దక్కించుకోవాలో నేర్పించండి'..

**హైదరాబాద్, ఆగస్టు 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రివ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు.



అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు.'సున్నా పెట్టు బడితో అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జిం చినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అను ముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భు తమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవ లం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెల ంగాణ యు వత మొత్తానికి చేశారు.

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి..

## కేంద్రమంత్రిని కోరిన మంత్రి పొంగులేటి

**ఢిల్లీ, ఆగస్టు 12 :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు (బుధవారం) న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏడాది క్రితమే సర్వే పూర్తి.. మంజూ రులోనే జాప్యంరాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్--2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు



ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు.ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయంకింద ఇచ్చే కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. తెల ంగాణ పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానంకేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొం గులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రా మీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొ చ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటిం చేందుకు అంగీకరించారు. కేంద్ర మం త్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, గౌతమ్ తదితరులు ఉన్నారు.

### ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ

## సూచనలు పాటించాలి

: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 12:** గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవా దుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్య మైన ంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (బుధవారం) ఎంసీ ఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు.మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు..మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, చేయాలని సూచించారు.

### భారత్‌పై వంద శాతం సుంకాలు..

ట్రంప్, మోదీ పరిష్కరించుకుంటారు




**అమెరికా :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా వంద శాతం సుంకాలు విధించాలనుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సుంకాల సమస్యను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పరిష్కరించుకుంటారని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో తెలిపారు. ఇరువురు నేతల మధ్య మంచి బంధం ఉందని ఆయన పేర్కొన్నారు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. రష్యా చమురును అత్యధికంగా కొనుగోలు చేసే ఐదు దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించేందుకు అధ్యక్షుడికి అధికారం కల్పించే బిల్లును అమెరికా సెనేట్ ఇటీవల ఆమోదించింది. రష్యా చమురు కొనుగోళ్లు ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చుతున్నాయన్నది అమెరికా వాదన.

# ఏపీ సరికొత్త సంస్కరణలు..

## ఏఐ టెక్నాలజీపై జీఎస్టీ అధికారుల ప్రశంసలు

**అమరావతి, ఆగస్టు 12 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పన్నుల శాఖ సంస్కరణలను జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ అధికారులు ప్రశంసించారు. దేశానికే ఆదర్శంగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని వ్యాఖ్యానించారు. ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన నమూనా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ సీనియర్ అధికారులు ఈరోజు (బుధవారం) సమావేశ మయ్యారు. ఏపీసీ టీడీలో ఏఐ ఆధారిత రిటర్నుల పరిశీలన, ఆడిట్, తనిఖీలను అధికారులు పరిశీలించారు. ఏఐ ఆధారిత న్యాయ కేసుల నిర్వ హణ, దర్యాప్తు విధానాలను పరిశీలించారు.ఏఐ డ్యాష్‌బోర్డులు, జీఎస్టీ డేటాతో రియల్‌టైమ్ జీఎస్‌డీపీ విశ్లేషణపై అధికారులు అధ్యయనం చేశారు. జీఎస్టీ సువిధ కేంద్రాన్ని సందర్శించి పన్ను చెల్లింపుదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఏఐ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణల్లో ఏపీ వాణిజ్య పన్నుల శాఖ పనితీరుపై అధికారులు ప్రశంసల వర్షం కురిపించారు. కేంద్రప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరించిన నమూనాగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని కొనియాడారు. ఏఐతో పన్నుల ప్రక్రియలు వేగవంతం అవుతా యని వెల్లడించారు.వ్యాపార నిర్వహణ మరింత సులభతరం అవుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆదాయం పెంపుతో పాటు దేశ ఆదాయాల పెరుగుదలకు ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దోహదం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఏఐ పన్నుల పరిపాలన విస్తరణకు జీఎస్టీఎన్ డేటా, సిస్టమ్ ఇంటిగ్రేషన్‌పై కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంతో డేటా పంచుకునే విధానంలో కేంద్రప్రభుత్వం సహకరించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.



# యూరియా యాప్ రద్దు చేయాలి: చేగుంట-మెదక్ రహదారిపై రైతుల రాస్తారోకో

### పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలి





**చేగుంట, ఆగస్టు 12 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం పొలంపల్లి చౌరస్తా దగ్గర రైతులు యూరియా ఎరువుల పంపిణీ కోసం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోలంపల్లి గ్రామ రైతులు బుధవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. యూరియా లభించక పంటలు దెబ్బతింటున్నాయని ఆగ్రహించిన రైతులు చేగుంట – మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.

**యాప్ విధానంతో అవస్థలు**

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా కొనుగోలు కోసం తెచ్చిన కొత్త యాప్ వల్ల సామాన్య రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

స్మార్ట్‌ఫోన్లు, సాంకేతిక పరిజ్ఞానం లేక, నెట్‌వర్క్ సమస్యల కారణంగా యాప్‌లో నమోదు చేసుకోవడం కష్టంగా మారిందని తెలిపారు. సమయానికి యూరియా దొరక్క వేసిన పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు.వెంటనే ఈ యాప్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే సహకార సంఘాలు, రిటైల్ డీలర్ల ద్వారా సరిపడా యూరియాను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

**స్తంభించిన రహదారి**

రైతులు రోడ్డుపై బైఠాయించడంతో చేగుంట – మెదక్ మార్గంలో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన యూరియా అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు.

ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# చేగుంట మహంకాళి ఆలయంలో హుండీ చోరీ: కలకలం

### చేగుంట మహంకాళి ఆలయంలో చోరీ సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు




**చేగుంట ఆగస్టు 12 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలోని మెదక్––చేగుంట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో హుండీ చోరీ ఘటన కలకలం రేపింది. ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ పూజారి మాట్లాడుతూగుర్తుతెలియని దుండగుడు ముసుగు ధరించి వచ్చి ఆలయ తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఆలయంలోని సీసీ కెమెరాల్లో నమోదైనట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సీసీ ఫుటేజీని పరిశీలించారు. చోరీకి పాల్పడిన వ్యక్తి ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉస్కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిటపోయిన వెంకటేశం, కార్యదర్శి గడ్డమీద బాలేష్, సహాయ కార్యదర్శి చింతాల సిద్ధరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంద్రుగు సతీష్, ఉప సర్పంచ్ రఫీ, గుండ్ల సంపత్,తదితరులు సంఘట స్థలాన్ని పరిశీలించారు

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాటును సమీక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్..





**పటాన్ చెరు, ఆగస్టు 12:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

రాబోయే స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న వేడుకల పై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.

# యూరియా కోసం 'చిన్న ఫోన్' రైతు కన్నీటి వ్యథ!






**?కొల్చారం ఆగస్టు 12 ( మెదక్ టుడే న్యూస్):**

వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఓ సామాన్య రైతుకు సాంకేతిక నిబంధనలు శాపంగా మారాయి. ఎరువుల కోసం సొసైటీ చుట్టూ తిరుగుతున్నా.. "పెద్ద ఫోన్ లేకపోవడం" వల్ల యూరియా దక్కక అభాగ్య రైతు తీవ్ర అవస్థలు పడుతున్న సంఘటన మెదక్ జిల్లా కొల్చా రం మండలం రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చోటుచేసుకుంది. చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలానికి యూరియా వేసుకోవడానికి రంగంపేట సహకార సంఘం వద్దకు వచ్చాడు. అయితే ఆన్‌లైన్ లేదా స్మార్ట్‌ఫోన్ ద్వారా బుకింగ్ ప్రకారమే ఎరువులు పంపిణీ చేస్తామని అధికారులు చెప్పడంతో ఆ రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.? "అయ్యా.. నా దగ్గర చిన్న కీప్యాడ్ ఫోన్ మాత్రమే ఉంది. పెద్ద ఫోన్ (స్మార్ట్‌ఫోన్) కొనే స్తోమత నాకు లేదు. ఆన్‌లైన్‌లో ఎలా బుక్ చేయాలో నాకు తెలియదు. నాకు ఇద్దరు కూతుళ్లు మాత్రమే ఉన్నారు.. నా బాధ ఆలకించి సాయం చేసే దిక్కు కూడా ఎవరూ లేరు" అంటూ సొసైటీ అటెండర్‌తో తన కష్టాన్ని చెప్పుకొని కన్నీటి పర్యంతమయ్యాడు.?సాంకేతికత పేరిట విధిస్తున్న నిబంధనల వల్ల డిజిటల్ పరిజ్ఞానం లేని పేద, వృద్ధ రైతులు ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి వారికి సొసైటీ సిబ్బందే ప్రత్యక్షంగా బుకింగ్ చేసి యూరియా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి ఆలయంలో ఘనంగా అమావాస్య పూజలు, మృత్యుంజయ హోమం




**అమీన్ పూర్ ఆగస్టు 12:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అమావాస్యను పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి భక్తితో అన్నాభిషేకం చేపట్టడంతో పాటు, ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రత్యేక ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా భక్తుడు మణికంఠ కుటుంబ సభ్యుల సౌజన్యంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని క్యారెక్టర్ తో కూడిన భక్తిభావంతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ మరియు వారి వేద పండితుల బృందం ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా కొనసాగాయి.లిప్రతి అమావాస్యకు మృత్యుంజయ హోమం – ప్రతి పౌర్ణమికి మహా చండీ హోమం:లిఈ సందర్భంగా ఆలయ ఈవో దేవానాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. భక్తుల సౌలభ్యం కోసం ఇకపై ప్రతి అమావాస్య రోజున ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమం, అలాగే ప్రతి పౌర్ణమి రోజున మహా చండీ హోమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని దైవకృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు మరియు హోమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందురోజునే ఆలయ అధికారులు, అర్చకులు లేదా దేవాలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం సేవలను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

# కల్తీ పన్నీర్‌పై అధికారి 'కావ్య' మౌనం ఎందుకు.?

- కల్తీ ఆహార లపై సమాచారం ఇచ్చినా స్పందన లేదు
- అక్కడికి వెళ్లినా అంతా సక్రమమేనా.?
- ఆటో ట్రాలీలో పన్నీర్ ప్యాకింగ్ చేయడమేంటి తప్పు కాదా.?
- ఫుడ్ ఇన్స్పెక్టర్ల బాధ్యతారాహిత్యం పై కమిషనర్ చర్యలు తీసుకునేనా.?
- ఫుడ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యంతోనే నగరంలో కల్తీ ఆహార పదార్థాల జోరు



**హైదరాబాద్,ఆగస్టు,12, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**

రోజులు మారుతున్నాయి, చట్టాలు కఠినమవుతున్నాయి, కల్తీ ఆహారంపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతున్నామని చెబుతోంది. అయిన నగరంలో కల్తీ పన్నీర్ దందా మాత్రం రోజురోజుకూ మరింత విస్తరిస్తుందన్న ఆరోపణ లు జోరుగా వినిపిస్తున్నాయి. ఒకవైపు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కల్తీ ఆహార పదార్థాలపై కఠిన చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో మరోవైపు ఫుడ్ ఇన్స్పెక్టర్ లు, ఆహార భద్రత అధికారుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న కల్తీ ఆహార సరఫరాల వ్యవహారాలపై సమాచారం అందించినా ఫుడ్ ఇన్స్పెక్టర్ లలో కనీస స్పందన లేకపోవడం ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చర్చనీయాంశంగా మారింది.

**ఫోన్ చేసినా స్పందించని అధికారి..**

ఉప్పల్ సర్కిల్ పరిధిలో

హబ్సిగూడ స్ట్రీట్ నంబర్-8లో ఆటో ట్రాలీలో పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారం అందడంతో రిపోర్టర్లు సంబంధిత పోలీసు అధికారులకు, ఫుడ్ ఇన్స్పెక్టర్ కావ్యను సంప్రదించేందుకు పలుమార్లు ప్రయత్నాలు చేసినారు. అయితే ఫుడ్ ఇన్స్పెక్టర్ మాత్రం ఫోన్‌కు స్పందించలేదని గతంలో కూడా ఎన్నిసార్లు ఫోన్ చేసిన అసలు ఫోన్ ఎత్తరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యవసర సమాచారం అధికారికి అందితే.. ఒక బాధ్యత గల అధికారిగా వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ ఫోన్‌కే స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమా.? నిర్లక్ష్యమా.? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఆటోలో ప్యాకింగ్.. నిబంధనలు ఎక్కడ.?**

హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 కి చేరుకున్న తర్వాత పన్నీర్ ప్యాకింగ్ ప్రక్రియను పరిశీలించినప్పటికీ అన్నీ సక్రమంగానే ఉన్నాయని అధికారి చెప్పినట్లు సమాచారం. అయితే ప్యాకెట్లపై బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, గడువు తేదీ, బరువు వంటి కీలక వివరాలు ప్రింట్ చేయలేదని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాలను విక్రయించే ముందు వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని అందించడం అత్యంత కీలకం. అలాంటప్పుడు ప్యాకేజింగ్ విధానం, లేబులింగ్, పరిశుభ్రత, తయారీ ప్రదేశం తదితర అంశాలపై సమగ్ర తనిఖీ జరిగిందా.? ఆటోలో పన్నీర్ ప్యాకింగ్ చేయవచ్చా దీనిపై ఇప్పుడు ఇన్స్పెక్టర్ తనిఖీలు చేశారు.? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**'ఓకే' అనడం వెనుక అసలు కారణమేంటి.?**

ఆహార భద్రత నిబంధనల ఉల్లంఘన ఏమీ లేకపోతే.. తనిఖీ సమయంలో ప్యాకింగ్ ప్రక్రియ, పన్నీర్ తయారీకి ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, నిల్వ విధానం, ప్యాకేజింగ్ వివరాలు, లేబులింగ్ తదితర అంశాలను ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీసు అధికారులు స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది.

అయితే స్ట్రీట్ నెంబర్ 8లో ఆటోలో ప్యాకింగ్ చేసే పన్నీరుకు ఇవన్నీ లేకున్నా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎలా ఓకే చెప్పారు. పూర్తి సరుకును మార్కెట్లోకి ఎలా పంపారు అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇవన్నీ లేకున్నా ఆ ఆటోలో సరుకును వదిలిపెట్టడం వెనుక అంతర్యం ఏమిటి.? క్షేత్రస్థాయిలో జరిగిన అధికారుల వ్యవహారంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క రూపాయి విలువచేసే చాక్లెట్ కే కవర్ పైన బ్యాచ్ నెంబర్, తయారు తేదీ, ఎక్స్పైరి తేదీ, బరువు వంటి ఇతర సమాచారం ఉంటుంది. సాధారణ ప్రజలకు వీటిపై అవగాహన ఉంది కానీ ప్రభుత్వ ఉద్యోగులైన అధికారులకు కనీస నిబంధనలను కూడా గుర్తించలేదా.? మరి గుర్తించి కావాలనే వదిలివేసారా.? ఇందులో అంతర్యం ఏమిటి.? అన్నదానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. వీడియోలు, ఫోటోలు ఉన్న తర్వాత కూడా

అధికారులు అన్నీ సక్రమంగా ఉన్నాయని చెప్పిన పరిస్థితుల్లో ఆ నిర్ణయానికి ఆధారాలేమిటి.? నమూనాలు సేకరించారా.? ప్రయోగశాల పరీక్షలకు పంపారా.? కంపెనీ నుంచి వచ్చిన బిల్లు ఉందా పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించారా.? అన్న ప్రశ్నలకు ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీసు అధికారుల నుండి సమాధానాలు రావాల్సి ఉంది.

**ఉన్నతాధికారుల మౌనం ఎందుకు.?**

కల్తీ ఆహారంపై సమాచారం ఇచ్చినప్పుడు సంబంధిత అధికారులు స్పందించకపోతే క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎలా జరుగుతాయి.? ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం లేదా.? ఇప్పుడు ఇన్స్పెక్...

# బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ.




**చిట్యాల, ఆగస్టు 12 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.స్థానిక కనకదుర్గ ఆలయం నుంచి మార్కెట్ యార్డు వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత జాతీయ జెండాలు చేతబూని ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా భారతదేశ గొప్పతనం, జాతీయ పతాక ఔన్నత్యాన్ని ప్రజలకు వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ, చంద్రశేఖర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శీను, మండల ప్రధాన కార్యదర్శి పున్నం విష్ణు, మాస శ్రీనివాస్, పొట్లపల్లి నరసింహ, కూరెళ్ల శ్రీనివాస్, కన్నబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్, నరేంద్రచారి, జయరపు రామకృష్ణ, వరికుప్పల నరసింహతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక యువత పాల్గొన్నారు..

# చిట్యాల లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్:



**చిట్యాల, ఆగస్టు 12 (**
చిట్యాల పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతులు, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు.
ఆయన వెంట హౌసింగ్ పీడీ లోకిలాల్, హౌసింగ్ డీఈ అబ్దుల్ వజీద్, ఏఈ ప్రీతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, కమిషనర్ గురులింగం, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు, మున్సిపల్ కౌన్సిలర్లు, హౌసింగ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఉగ్గిడి పెద్ద మల్లయ్య మృతికి నివాళు లర్పించిన కాటం వెంకటేశం



**చిట్యాల,ఆగస్టు 12**
నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం వ్యక్తిగత సహాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్ యాదవ్ తండ్రి ఉగ్గిడి పెద్ద మల్లయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయానికి చిట్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం ఘనంగా నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ఏను రఘుమారెడ్డి, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, అంతటి నరసింహ , అంశాల శ్రవణ్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పెద్ద మల్లయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

## - ఎస్ ఐ అరుణ్ కుమార్



**దౌల్తాబాద్ ఆగష్టు 12**
గ్రామీణ నిరుపేద నిరుద్యోగ యువత అఖిల రాజ్ ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఎస్ ఐ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. అఖిల రాజ్ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించే ప్రిలిమినరీ పరీక్ష లో మండల పరిధిలోని యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు భరించలేని వారికి ఇది ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు, నాయకులు డప్పు శివరాజ్, సీనియర్ జర్నలిస్ట్ శంభు లింగం, పలు సంఘాల నాయకులు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, పాల్గొన్నారు.

# అనుభవపూర్వక అభ్యాసానికి గీతం పెద్దపీట

- ఆటోడెస్క్ ఫ్యూజన్ ఇన్ సైడర్ కార్యక్రమం ఏర్పాటు
- చురుకుగా పాల్గొన్న విద్యార్థులు






**పటాన్ చెరు, ఆగస్టు 12:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్, సాంకేతిక రంగాలలో రాణించడానికి అవసరమైన పరిశ్రమతో అనుబంధం, అనుభవపూర్వక అభ్యాసాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా, గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు 'ఆటోడెస్క్ ఫ్యూజన్ ఇన్ సైడర్' పేరిట నైపుణ్య పెంపుదల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి, ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ లోని తాజా పరిణామాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక అవకాశాన్ని కల్పించింది.క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ సుజయ్ డిసౌజా నేతృత్వంలోని ఆటోడెస్క్ పరిశ్రమ నిపుణులతో కూడిన ఎనిమిది మంది బృందం, విద్యార్థులతో సంభాషించి, అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్, ఉత్పత్తి-అభివృద్ధి రంగంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. కొత్త ఆటోడెస్క్ ఉత్పత్తుల పరీక్ష, అనువర్తనాన్ని కూడా ప్రదర్శించి, విద్యార్థులకు అధునాతన రూపకల్పన, ఇంజనీరింగ్ సాధనాలపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు మూడు వారాల వ్యవధిలో పూర్తి చేయడానికి రూపకల్పన, అనుకరణ, సాంకేతిక చిత్రలేఖనం, చిత్రీకరణ తో కూడిన డిజైన్ సవాళ్లు ఇచ్చారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రాజెక్టు బృందాలు, వ్యక్తిగత ప్రతిభావంతులను వారి పనితీరు, ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా అవార్డులతో సత్కరించనున్నారు.విద్యార్థులు, నిజ జీవిత సవాళ్లను పరిష్కరించడానికి ఇంజనీరింగ్ పరిజ్ఞానం, డిజైన్ థింకింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఎలా అన్వయించగలరో ప్రదర్శిస్తూ, బరువును మోయగలిగే ఎక్సోస్కెలిటన్, స్వయంప్రతిపత్తితో పనిచేసే నదీ శుభ్రత రోబోట్ వంటి వినూత్న ఉత్పత్తి-అభివృద్ధి భావనలను కూడా ప్రదర్శించారు.కోర్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ రమేష్ వడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ, ఆటోడెస్క్ ప్రతినిధులకు స్వాగతం పలికి, వారిని సత్కరించారు. ఇంజనీరింగ్ వృత్తిలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో పరిశ్రమ-విద్యాసంస్థల సహకారం ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అధ్యాపకుడు డాక్టర్ వీరప్రతాప్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఆటోడెస్క్ నిపుణులతో అర్థవంతమైన చర్చలలో నిమగ్నమయ్యారు. విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలడిగి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడానికి, పరిశ్రమ పోకడలను అన్వేషించడానికి, అధునాతన ఇంజనీరింగ్ సాంకేతికతల ఆచరణాత్మక అనువర్తనాలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక సుసంపన్నమైన వేదికను అందించింది.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- పటాన్చెరులో ఘనంగా సాగిన 'తిరంగా యాత్ర'





**పటాన్ చెరు, ఆగస్టు 12:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువశక్తిని సక్రమ మార్గంలో వినియోగించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. యువజన వికాస సమితి ఆధ్వర్యంలో పటాన్చెరులోని మైత్రి మైదానంలో నిర్వహించిన 'తిరంగా యాత్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్య, క్రీడలు, సాంకేతిక రంగాల్లో యువత రాణించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.నేడు మాదక ద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తును, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతినడమే కాకుండా నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు మరియు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. సమాజంలో ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.తిరంగా యాత్ర వంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొంటూ, కార్యక్రమ నిర్వాహక కమిటీని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, బల్వంత్, హమీద్, ధనరాజ్, షకీల్, కొండల్, టింకు, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు, , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**మెదక్ టుడే న్యూస్ ఆగస్టు :-12 మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**
)పాపన్నపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల శ్రీ వనదుర్గాభవాని అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు.అనంతరం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వనదుర్గాభవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో కొద్దిసేపు ప్రత్యేక ప్రార్థనలు చేసి, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఆలయ అర్చకులు మంత్రికి అమ్మవారి విశేష పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, అమ్మవారి చరిత్ర, ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాల గురించి అర్చకులు మంత్రికి వివరించారు.ఏడుపాయల వనదుర్గాభవాని ఆలయం తెలంగాణలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోందని, ప్రతిరోజూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. మంత్రి ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు మంత్రితో కలిసి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం మంత్రి అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ఆలయం నుంచి బయలుదేరారు.

# ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ మృతి

**మల్కాజ్‌గిరి :** మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. 2024 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ సాయికుమార్ రాత్రి విధుల్లో ఉండి ఠాణాలోని బాత్?రూంలో తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కానిస్టేబుల్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సరికే : తెల్లవారు జామున 2.30 గంటలకు ఘటన జరిగినట్లు తోటి సిబ్బంది చెబుతున్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డాడనే విషయాన్ని తెలుసుకున్న వెంటనే తోటి పోలీసు సిబ్బంది అతనిని ముందుగా కామినేని ఆస్పత్రికి తరలించారు. దీంతో పరీక్షించిన వైద్యులు అప్పటికే సాయికుమార్ మృతిచెందినట్లు నిర్ధారించారు. తమకు మృతదేహాన్ని చూపించకుండానే పోస్టుమార్టం కోసం ఎందుకు తరలించారని సాయికుమార్ కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. ఎల్బీనగర్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ ఏసీపీ ఆఫీసులో విధులు :




2024లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన సాయికుమార్ ప్రస్తుతం ఈ-కాప్స్ డ్యూటీ కోసం ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఎల్బీనగర్?కు సమీపంలోని కర్మన్‌ఘాట్‌లో స్నేహితులతో కలిసి ఉంటున్నారు. పోలీసులతో వాగ్వాదం : కానిస్టేబుల్ సాయికుమార్ మృతి వార్త విన్న బంధువులు, వివిధ సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. ఆగ్రహంతో ఠాణాలోని ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్?లను వారు ధ్వంసం చేశారు. తమకు చూపించకుండానే మృతదేహాన్ని ఎందుకు తరలించారని బంధువుల ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయికుమార్ ఆత్మహత్య చేసుకోలేదని బంధువులు చెబుతుండగా పోలీసులతో వాగ్వాదం చెలరేగింది. ఆత్మహత్య చేసుకుంటే రక్తపుమరకలు ఎందుకున్నాయని ప్రశిస్తున్నారు. దీంతో ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌ను డీసీపీ అనురాధ పరిశీలించారు. పీఎస్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మృతుడు సాయికుమార్‌ది రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండాలేమూరు గ్రామం. రెక్కల కష్టంతో చదివిస్తే ఉద్యోగం సాధించిన ఆనందం కొద్ది రోజుల్లోనే అడియాశలు అయిపోయాయని మృతుడి తల్లి విజయ, తండ్రి బోడియా ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోవాల్సిన కష్టం ఎందుకొచ్చింది? ఎలాంటి ఇబ్బంది పెట్టి ఉంటారో అని బంధువులు ఆరోపిస్తున్నారు. సీఐ తన కొడుకుని చంపాడని తల్లి విజయ ఆరోపించింది. "నా కొడుకును టార్చర్? పెట్టారు. రాత్రి నాతో ఫోన్‌లో మాట్లాడాడు. నా కొడుకును ఎందుకు చంపేశారు. ఎందుకు చంపి ఉరి వేశారు. సీఐ సారే నా కొడుకును చంపేశాడు. ఆ రూంలో సీసీ కెమెరా ఎందుకు లేదు. ఆయన ఫోన్? ఎందుకు స్విచ్ ఆఫ్ చేశారు. మేం వచ్చే వరకు మాకు నా కొడుకును ఎందుకు చూపెట్టలేదు. మాకు న్యాయం చేయాలి" – విజయ, మృతుడి తల్లి

# నేత కార్మికుడు వెంకటేశం కుటుంబానికి కేటీఆర్ పరామర్శ



**సిరిసిల్ల:** సిరిసిల్లలో కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశం కూతురు చదువుతున్న స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి.. మీ శాతవాహన స్కూల్‌లో వాళ్ల పాప ప్రసన్న ఐదో తరగతి చదువుతుంది. మొత్తం ఆ అమ్మాయికి 10వ తరగతి దాకా నేనే చదవిపిస్తా. ఒక రూపాయి కూడా మీరు తీసుకోవద్దు. మొత్తం నేను కడతానని చెప్పారు. రూ.3 లక్షలు పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయించిన. ఇంకేమైనా ఉంటే కూడా నేను సాయం చేస్తా.. మీరు భయపడొద్దు. పాప చదువు బాధ్యతతోపాటు వారికి ఇల్లు కట్టిస్తానని కేటీఆర్ హామీనిచ్చారు. వెంకటేశం మృతికి కారణమైన వారిని శిక్ష పడేంత వరకు వదిలిపెట్టనని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బంజారాల సంస్కృతికి ప్రతీక 'తీజ్'



**రుద్రంగి(కరీంనగర్):** గిరిజన తండాల్లో సంస్కృతి, ఆచారాలకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే పండుగల్లో తీజ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. తీజ్‌ను కేవలం తండాల్లో పెళ్లి కాని గిరిజన యువతులు మాత్రమే నిర్వహిస్తుంటారు. తమ ఆచార, వ్యవహారాలకు అనుగుణంగా ఆషాఢం, శ్రావణమాసంలో తీజ్ పండుగను నిర్వహిస్తారు. ఆధునిక కాలంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికి గిరి జనులు తమ సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకుం టూ వస్తున్నారు. యువ తుల ప్రత్యేక పూజలుతండాలోని పెద్ద మనిషి సూచనల మేరకు పండుగ జరుపుకొనే రోజును యువతులందరు కలిసి నిర్ణ యించుకుంటారు. యువతులు వారి సోదరులతో కలిసి అడవికి వెళ్లి పుట్టమన్ను సేకరిస్తారు. అల్లిన బుట్టలో పుట్ట మన్ను పోసి గోధుమ గింజలను వేస్తారు. ఇలా చేసిన బుట్టలను తండా పెద్ద మనిషి ఇంటి ఎదుట ఏర్పాటుచేసిన మంచెపై పెడుతారు. గోధుమ గింజలు ఉన్న వెదురు బుట్టలపైన మొలకలు వచ్చే వరకు తొమ్మిది రోజుల పాటు నీళ్లు పోస్తారు. తమ జీవితంలోకి మంచి భాగస్వామి రావాలని, తండాకు మంచి జరగాలని, అందరూ బాగుండాలనే ఉద్దేశంతో తొమ్మిది రోజులు ఉపవ్తరు. మ్మిదో రోజు గిరిజన ప్రత్యేక దుస్తులు, ఆభరణాలు ధరించి తండా పెద్ద ఇంటి వద్దకు చేరుకుంటారు. ఊరేగిం పుగా వెళ్లి చెరువులు, వాగుల్లో గోదుమ మొలకలను నిమజ్జనం చేస్తారు. దీంతో పండగ ముగుస్తుంది

# వార్ధా-వెయిన్‌గంగ నదీ సంగమ ప్రాంతలోనే బ్యారేజీ - తుమ్మిడిహెట్టి డీపీఆర్‌లో సిఫార్సు

**హైదరాబాద్ :** తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించడానికి వార్ధా – వెయిన్‌గంగ నదులు కలిసే ప్రాంతమే అత్యంత అనువైనదని సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) వెల్లడించింది. ఇక్కడ 150 మీటర్ల పూర్తి స్థాయి నీటి మట్టంతో 6.517 కి.మీ. పొడవుతో బ్యారేజీ నిర్మించడం వల్ల గేట్ల నిర్వహణ సులభంగా ఉంటుందని పేర్కొంది. వన్యమృగ సంరక్షణ ప్రాంతంలోనూ ఎలాంటి ముంపు ఉండదని స్పష్టం చేసింది. మొత్తం ముంపులో 68 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని వెల్లడించింది. బ్యారేజీని ఎక్కడ నిర్మించాలన్న విషయంపై నాలుగు ప్రత్యామ్నాయాల గురించి డీపీఆర్‌లో పేర్కొనడంతో పాటు ఇందులో వార్ధా – వెయిన్‌గంగ కలిసే ప్రాంతం వద్ద బ్యారేజీకి సిఫార్సు చేసింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్ల బ్యారేజీకి నీటిని మళ్లించి అక్కడి నుంచి ప్రస్తుతమున్న లిఫ్టుల ద్వారా ఎల్లంపల్లికి ఎత్తిపోయడం, 5.85 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించేలా తయారు చేసిన డీపీఆర్ ప్రకారం పథకం నిర్మాణ వ్యయం రూ.12,085 కోట్లుగా తెలిపారు. 2025-26 ధరల ఆధారంగా ఈ అంచనాను రూపొందించారు. ఈ పథకానికి సంబంధించిన




శాఖకు అందజేసింది. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. 148 మీటర్ల ఎత్తుకే పరిమితం చేయాలని : ఉమ్మడి ఏపీలో తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల పూర్తి స్థాయి నీటిమట్టంతో బ్యారేజీ నిర్మించి 160 టీఎంసీల నీటిని మళ్లించి చేవెళ్ల వరకు సరఫరా చేసేలా ప్రాణహిత-చేవెళ్లను చేపట్టారు. 28 ప్యాకేజీలుగా పనులను విభజించి టెండర్లు ఖరారు చేశారు. కొన్ని పనులు కూడా మొదలుపెట్టారు. దీనిలో భాగంగానే బ్యారేజీ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరిపి అంతర్‌రాష్ట్ర బోర్డు ఏర్పాటు చేశారు. అయినా తుది నిర్ణయానికి రాలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా చర్చలు జరిగినప్పటికీ 148 మీటర్ల ఎత్తుకే పరిమితం చేయాలని మహారాష్ట్ర సూచించింది. డీపీఆర్‌లోని ప్రధాన అంశాలివే : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించే బ్యారేజీ నుంచి 71.5 కి.మీ. దూరం కాలువ పనులను ప్రాణహి త – చేవెళ్లలో భాగంగా చేపట్టారు. 71.5 కి.మీ. నుంచి ఎల్లంపల్లికి లిఫ్టు ద్వారా ఎత్తిపోసేలా ప్రణాళికలు రచించారు. ఇందులో భాగంగా 40 కి.మీ. వరకు కాలువ పనిని గతంలో చేపట్టారు. ఈ కాలువను 76.65 కి.మీ. వరకు పొడిగించాలి, తర్వాత 20.9 కి.మీ. దూరం టన్నెల్ తవ్వకం ఉంటుంది. ఆ తర్వాత 8.25 కి.మీ. గ్రావిటీ కాలువ తవ్వి సుందిళ్ల బ్యారేజీకి మళ్లిస్తారు. సుందిళ్ల బ్యారేజీకి ఎగువన మూడు కి.మీ. దూరంలో ఫోర్‌షోర్‌లో ఈ నీరు కలుస్తుంది. సుందిళ్ల నుంచి ప్రస్తుతం ఉన్న లిఫ్టు ద్వారానే ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోస్తారు. ప్రాణహిత నుంచి 20 టీఎంసీలు వినియోగించుకొనేలా ఇప్పటికే ఆమోదించిన నీటితో పాటు నికర జలాల్లోనే మరో 57.086 టీఎంసీలు కలిపి 77.086 టీఎంసీలు మళ్లించాల్సి వస్తుందని, అయితే 80 టీఎంసీలు మళ్లించేలా నిర్ణయించినట్లు డీపీఆర్ పేర్కొంది. వార్ధా – వెయిన్‌గంగ కలిసే చోట బ్యారేజీ : గతంలో వార్ధా – వెయిన్‌గంగ కలిసిన తర్వాత 1.5 కి.మీ. దిగువన 3.4 కి.మీ. పొడవుతో బ్యారేజీ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దీనివల్ల చప్రాల వన్యమృగ సంరక్షణ ప్రాంతం ముంపునకు గురవుతుంది. దీంతో పాటు మరో మూడు ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించి చివరకు వార్ధా – వెయిన్‌గంగ కలిసే చోట బ్యారేజీ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. 62,232 క్యూసెక్కుల వరద ప్రవాహం వెళ్లేలా ౨ 77 గేట్లు, వార్ధాకు 60 గేట్లతో డిజైన్ చేశారు.

# నీట్ జేఈఈలకు తెలంగాణలో ఫ్రీ కోచింగ్

**హైదరాబాద్ :** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన బీసీ విద్యార్థులు వైద్య, ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌లలో ప్రతిభ కనబరిచి, ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థలు, వైద్య కళాశాలల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా ఫులే తెలంగాణ బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాలు చర్యలు చేపట్టాయి. నీట్?-యూజీ, జేఈఈ 2027కుగాను ఫ్రీ లాంగ్ టర్మ్, రెసిడెన్షియల్ ట్రైనింగ్‌ను అందిస్తున్నారు. ఇంటర్?లో ఉత్తీర్ణులు, నీట్, జేఈఈ -2026లో ప్రతిభ చూపించిన విద్యార్థులు శిక్షణకు అర్హులు. ఎంపిక విధానం : ఈ ఫ్రీ కోచింగ్‌కు అడ్మిషన్లు మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా కల్పిస్తారు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సంవత్సర ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలు రూ.2లక్షలు మించకూడదు. దీని ముఖ్య ఉద్దేశం నిజమైన పేద విద్యార్థులకు వారికి నాణ్యమైన మంచి



ర్యాంకు తెప్పించేలా చేయడం. రెండు కేంద్రాల్లో : ఈ ఉచిత శిక్షణకు సంబంధించి ఆగస్టు 9న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అర్హత ఉన్న విద్యార్థులు ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్?లో-50, జేఈఈ విభాగంలో 50 సీట్లు ఉన్నాయి. విద్యార్థినులకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) నాగోల్‌లో, బాలురకు సీవోఈ కాలేజీ అబ్దుల్లాపూర్‌మెట్‌లో లాంగ్‌టర్మ్ శిక్షణను అందించనున్నారు. ఎలా దరఖాస్తు చేసుకోవాలి : ఉచిత శిక్షణ పొందాలనుకునే ఆసక్తి, అర్హులైన విద్యార్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారు లు కోరారు. ఇక్కడ ప్రవేశం పొందితే నిపుణ ౨లైన అధ్యాపకులచే భోదన ఉంటుంది. ఉచిత వసతితో పాటు స్టడీ మెటిరియల్?ను కూడా అందించనున్నారు. మంచి ర్యాంకు సాధించేందుకు విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇస్తారు. ప్రత్యేక ప్రణాళికతో తరగతులు, మాక్‌టెస్ట్‌లు, గ్రాండ్ టెస్ట్‌లను నిర్వహిస్తారు.' తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నీట్, జేఈఈలకు ఉచిత శిక్షణను అందించనున్నారు. దీని ద్వారా వైద్య, ఇంజినీరింగ్ సంస్థల్లో ప్రవేశాలు పొంది, ఆయా రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది-జె.రాజేశం, బీసీ గురుకులాల ప్రాంతీయ సమన్వయ కర్త, మెదక్‌సద్వినియోగం చేసుకోండి : ప్రతిభ ఉండి పేదరికం కారణంగా నీట్?, జేఈఈ శిక్షణ తీసుకోలేకపోతున్న విద్యార్థులకు ఇది నిజంగా సువర్ణవకాశం. ఎలాంటి ఫీజు చెల్లించకుండానే నిపుణులైన అధ్యాపకుల నుంచి శిక్షణ పొందొచ్చు. తద్వారా మేటి ఇంజినీరింగ్ కళాశాలల్లో సీటు సాధించేందుకు అవకాశం ఉంటుంది. ఆగస్టు 16 వరకే దరఖాస్తుకు సమయం ఉన్నందువల్ల చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. ఈ అవకాశాన్ని వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# రాజీవ్ గాంధీ సద్భావన యాత్రతో ట్రాఫిక్ తిప్పలు

**నారాయణపేట:** రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర నారాయణపేట జిల్లాకు చేరింది. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా నుంచి కృష్ణ మండలం రోడ్డు మీదుగా మక్తల్ చేరుకుంది. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో స్థానిక నాయకులు స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12.40 గంటలకు మక్తల్ అంబేద్కర్ చౌరస్తాకు యాత్ర చేరుకుంది. మున్సిపల్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు ఏర్పాట్లు చేశారు. యాత్ర కారణంగా జాతీయ రహదారిపై () భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్టాండ్‌తో పాటు పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పూర్తిగా ట్రాఫిక్ ఏర్పడింది. అసలే అమావాస్య కావడంతో మక్తల్ లో ప్రసిద్ధి గాంచిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. భక్తులు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుని అవస్థలు పడ్డారు. సద్భావన యాత్రకు స్వాగతం పలికే కార్యక్రమం ప్రజలకు అసౌకర్యంగా మారడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.




# వికారాబాద్‌లో రూ.27 లక్షల విలువైన గంజాయి పట్టివేత..



**వికారాబాద్:** తాండూరులో రైలులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 52.88 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.27 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పక్కా సమాచారంతో దాడులుఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు తాండూరులో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రైలులో గంజాయిని తీసుకొచ్చిన ముగ్గురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి తాండూరులో రైలు దిగి, అక్కడి నుంచి మహారాష్ట్రకు తరలించేందుకు ఎదురుచూస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నిందితులు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బ్రీఫ్‌కేసుల్లో గంజాయి ప్యాకెట్లను పెట్టుకుని తరలిస్తున్న సమయంలో అధికారులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన మధు ప్రధాన్ (34), సింబా సాహక్ (22), నీల్ మండల్ (22)లను అధికారులు అరెస్ట్ చేశారు. గంజాయి అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో ఎక్సైజ్ అధికారులు విచారణ

# ఎస్ఐఆర్ ధ్రువీకరణపత్రంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదు

**హైదరాబాద్ :** ఎస్ఐఆర్‌లో ఓటరు అర్హత ధ్రువీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదని కేంద్ర ఎన్నికల కమి షన్ స్పష్టం చేసింది. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కేవలం రేషన్‌కార్డుకు సమానమైన డాక్యుమెంట్ మాత్రమేనని సీఈసీ తెలిపింది. సుప్రీంకోర్టు ఆమోదించిన 12 డాక్యుమెంట్లలో రేషన్‌కార్డు లేనందున దాని ఆధారంగా ఇచ్చే ఎఫ్‌ఆర్‌సీని పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెప్పింది. అవసరమైతే ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన మెమో నిబంధనల మేరకు జారీ చేసిన ఫ్యామిలీ



మెంబర్ సర్టిఫికెట్ సమర్పించవచ్చునని సూచించింది. జీవో 172 జారీ : ఈ నెల 17న ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సుమారు కోటి మందికి ఎన్నికల కమిషన్ నోటీసులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈసీ నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు అర్హతను ధ్రువీకరించుకునేందుకు 12 పత్రాల్లో ఒకటి సమర్పించాల్సి ఉంటుంది. ఆ పన్నెండు డాక్యుమెంట్లలో రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కూడా ఒకటని నోటిఫికేషన్‌లో సీఈసీ తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూడా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఇటీవల నిర్ణయించిన ప్రభుత్వం గత నెల 25న జీవో 172 జారీ చేసింది. రేషన్ కార్డుల్లోని డేటా ఆధారంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తహశీల్దార్లను ప్రభుత్వం ఆదేశించిం ది. కేంద్ర ఎన్నికల కమిషన్ స్పష్టత : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పరిగణనలోకి తీసుకోవడంపై స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గత నెల 31, ఈ నెల 10వ తేదీల్లో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాశారు.

**printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..**